‘పది’ ఫలితాల్లో ‘సర్కార్’ సత్తా

- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించిన విద్యార్థులు



గీతానగర్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించారు.

సిరిసిల్లటౌన్: పది ఫలితాల్లో సిరిసిల్ల విద్యానగర్‌లోని బీసీ గురుకుల విద్యాలయం (ఎంజేపీటీబీసీడబ్ల్యూ) విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో 70 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా మొత్తం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సుస్మిత తెలిపారు. గట్ల మానస్విని 573/600 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. విద్యార్థులు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

సిరిసిల్ల ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని శివనగర్ కుసుమ రామయ్య ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సిరిసిల్ల ప్రసన్న 561, కొండ అలేఖ్య 552, ఐట్ల జాహ్నవి 543 మార్కులు సాధించారు. గీతానగర్ బాలికల పాఠశాలలో మంచికట్ల సాహితి 572, గడదాసు రచన 570, చిదురాల నవదీప్ 567, సబ్బని చరణ్ 564, మిరుదొడ్డి లహరి 562, బిట్ల వైష్ణవి 562, కట్ల వర్షిణి 562 మార్కులు సాధించగా హెచ్‌ఎం లోకిని శారద అభినందించారు. నెహ్రూనగర్ జెడ్పీ హైస్కూల్‌లో యాసరవేణి సాయిహర్షిత్ 573, యెలిగేటి భానుతేజ 562, గాజుల నవజీత్ 561, తోట సుశ్రుత 558, అరుకాల కావ్య 545, ఇమ్మడిశెట్టి రక్షిత 536 మార్కులు సాధించగా.. ప్రధానోపాధ్యాయిని భాగ్యరేఖ, ఉపాధ్యాయులు అభినందించారు.

వేములవాడ పట్టణంలో..

వేములవాడఅర్బన్: వేములవాడ జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల 91 శాతం, వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 88 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ తిప్పాపూర్ పాఠశాల 88 శాతం ,జెడ్పీహెచ్‌ఎస్ శాత్రాజుపల్లి వందశాతం, జెడ్పీహెచ్‌ఎస్ కొనాయపల్లి 50 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ చీర్లవంచ 93 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ రుద్రవరం వంద శాతం, జెడ్పీహెచ్‌ఎస్ అనుపురం 95 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ మారుపాక 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండల టాపర్‌గా కే బన్నీ 563 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజిపేట, మర్రిపల్లి కస్తూర్బా గంధీ పాఠశాలలో చదివే ఎస్.శ్రీజ 544/600, మార్కులు సాధించింది.

గంభీరావుపేటలో..



విష్ణు ప్రియ

గంభీరావుపేట మండలంలో ఆయా పాఠశాలల నుంచి 542 మంది పరీక్షలు రాయగా.. 538 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దమ్మన్నపేట మోడల్ స్కూల్‌కు చెందిన విష్ణు ప్రియ 580 మార్కులతో టాపర్‌గా నిలిచింది. మండల వ్యాప్తంగా 99. 26శాతం ఉత్తీర్ణత సాధించారు.

కోనరావుపేటలో 98.3



మోడల్ స్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కోనరావుపేట: మండలంలోని పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కోనరావుపేటలోని మోడల్ స్కూల్, నిమ్మపల్లి, బావుసాయిపేట, నిజామాబాద్, నాగారం, కనగర్తి, కొలనూర్, మామిడిపల్లి ఉన్నతపాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సా. దించినట్లు ఎంఈవో మురళినాయక్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కలిపి 98.3 ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపారు. నిజామాబాద్ పాఠశాలకు చెందిన పస్తం అక్షయ 560, లంబ మహేశ్ 555, మామిడిపల్లిలో జే. వర్షిత 538, బి. అరవింద్ 535, నవ్యశ్రీ 532 మార్కులు, మోడల్ స్కూల్‌లో బొల్లు అక్షయ 548, మోకాళ్ల రుష్యంత్‌రెడ్డి 547, గోపు అభినంద్ 545 మార్కులు సాధించారు.

చందుర్తిలో..





వైశాలి | అనిరుధ్ | అక్షయ

చందుర్తి : మండలంలోని మూడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన సోమినేని వైశాలి విద్యార్థిని 568 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మల్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన దొంతుల అనిరుద్ 565 మార్కులు, సనుగుల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. అక్షయ 557 మార్కులు సాధించారు. బండపల్లి, లింగంపేట, మల్యాల, చందుర్తి కెజీబీవీ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి.

రుద్రంగి మండలం..



జాహ్నవి



శ్రావణ్య

రుద్రంగి: రుద్రంగి కేజీబీవీ ప్రభంజనం సృష్టించింది. కేజీబీవీ విద్యార్థినులు పాస్‌శెట్టి జాహ్నవి 561 మార్కులతో మండలంలో మొదటి స్థానం, పి.శ్రావణ్య 559 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. వందశాతం ఉత్తీర్ణత సాధించింది.

వీర్నపల్లి



అక్షయ



రిషిత

వీర్నపల్లి: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదివే విద్యార్థి ఎస్.అక్షయ 541 మార్కులు, ఎం.రిషిత 536 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్.కె. అశోక్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

బోయినపల్లిలో..



అక్షిత



గజ్జె రేఖ



మణ్వితారెడ్డి



లయశ్రీ



శివాని

బోయినపల్లి: బోయినపల్లి మండలంలో మొత్తం 309 మంది విద్యార్థులు పదోతరగతి పరిక్షలు రాయగా 308 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో ఎస్.శ్రవణ్‌కుమార్ తెలిపారు. బోయినపల్లి, స్తంభంపల్లి, విలాసాగర్, నర్సింగాపూర్, వెంకట్రావుపల్లి, మాన్వాడ, మల్లాపూర్, వరదవెల్లి, కొదురుపాక హైస్కూళ్ల పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బోయినపల్లి కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటారు. మోడల్ స్కూల్‌కు చెందిన కే.అక్షిత 567 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఇదే పాఠశాలకు పి.రిత్విక్ 562, పి.అక్షయ 559 మార్కులు సాధించింది. మొత్తం 83 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 10 మందికి 550కుపైగా, 64 మందికి 500కు పైగా మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ తెలిపారు. బోయినపల్లి కేజీబీవీ పాఠశాలలో 38 మంది విద్యార్థినులకు 38 మంది ఉత్తీర్ణులైనట్లు ఎస్‌వో లింగవ్వ తెలిపారు. ఇందులో గజ్జె రేఖ 557, గుండ్రెడ్డి మణ్వితారెడ్డి 557, కే.లయశ్రీ 555 మార్కులు సాధించారన్నారు. విలాసాగర్ హైస్కూల్‌కు చెందిన గంగాధర శివాని 559 మార్కులు సాధించింది.

ముస్తాబాద్ మండలంలో..



లహరి



ఎండీ సానియ



సృజన్‌రెడ్డి

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్ మోడల్‌స్కూల్‌లో వి.పూజ 569 మార్కులు, అనుపమ 563, ఎం.సంజన 565, లిఖిత 564 మార్కులు సాధించారు. ముస్తాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాయానికి చెందిన జక్కని విఘ్నేశ్ 580 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచారు. అరుణ్‌కుమార్ 579, గౌతమ్ 567 మార్కులు సాధించారు. కొండాపూర్ జెడ్పీ పాఠశాలకు చెందిన ఎండీ సానియా 568 మార్కులు, ఎం.కీర్తన 546, ఆవునూర్ జెడ్పీకి చెందిన ఆదిత్యవర్ధన్ 566, పి.హరిక 562 సాధించారు. బందనకల్ జెడ్పీ పాఠశాలకు చెందిన పావని 557, లాస్య ప్రియ 546 మార్కులు సాధించారు. కేజీబీవీకి చెందిన అలేఖ్య, అక్షర 541, ముస్తాబాద్ బాలుర పాఠశాలకు చెందిన దీక్షిత 524, మనీష 506, బాలికల పాఠశాలకు చెందిన మైథిలి 559, అశ్విని 543, పోతుగల్ జెడ్పీకి చెందిన హరిక 552, గణేశ్ 536 సాధించారు. నామాపూర్ జెడ్పీకి చెందిన రామ్‌చరణ్ 528, కె.చరణ్య 514 మార్కులు సాధించారు.

తంగళ్లపల్లిలో..



తంగళ్లపల్లి: ప్రతిభ చూపిన విద్యార్థులతో తలిదండ్రులు, ఉపాధ్యాయులు

తంగళ్లపల్లి: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు సత్తాచాటారు. బద్దెనపల్లి పీఎం శ్రీ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు పి. కీర్తన 569, ఎల్ స్ఫూర్తి 563, ఎస్ విష్ణు ప్రియ 553, ఎం ప్రణీత 553, బి.శిరీష 545 మార్కులు సాధించారు. ఓబులాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గోగు సుప్రజ 485, సామనపెల్లి రుచిత 470, ముడావత్ రాకేశ్ 441 మార్కులు సాధించారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

ఇల్లంతకుంటలో..



మీనాక్షి



భావన



అర్చిత

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సీహెచ్ శ్వేతారెడ్డి, కే స్వర్ణిక, ఏఅశ్విత ఒక్కొక్కరు 573 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. టీఎస్ గురుకుల పాఠశాల నుంచి కే మీనాక్షి 571 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సంధ్యారాణి ఈ సందర్భంగా పేర్కొన్నారు. దాచారం హైస్కూల్ నుంచి గొడుగు భావన 570 మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు రాణి తెలిపారు. కేజీబీవీ నుంచి ఏ అర్చిత 564 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శిరీష పేర్కొన్నారు.

ఎల్లారెడ్డిపేట మండలంలో 95శాతం ఉత్తీర్ణత

ఎల్లారెడ్డిపేట: మండలంలో 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. దుమాల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆర్. అర్పిత 574 మార్కులు సాధించి మ ండల మొదటి ర్యాంక్ సాధించారు. రాచర్లగొల్లపల్లి విద్యార్థిని పి. ప్రణవి 564, రాచర్లబొప్పాపూర్ విద్యార్థులు పి. రిషిక, ఆర్. శ్రీవర్షిణి 562 మార్కులతో మూడవ ర్యాంక్ సాధించారు. రాచర్ల తిమ్మాపూర్ విద్యార్థిని ఎస్. నాగవర్షిణి, వెంకటాపూర్ విద్యార్థిని ఎస్. సురేఖ 559 మార్కులు సాధించారు. రాచర్లగొల్లపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పి. ప్రణవి స్వేచ్ఛ ఉత్తమ మా ర్కులు సాధించగా సన్మానించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.







ప్రణవి | రిషిక | శ్రీవర్షిణి | సురేఖ | అర్పిత

ఎల్లారెడ్డిపేట బంద్ విజయవంతం



ఎల్లారెడ్డిపేటలో పాకిస్థాన్ జెండా చిత్రపటాన్ని దహనం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఎల్లారెడ్డిపేట: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్లారెడ్డిపేట మండల బంద్ బుధవారం విజయవంతమైంది. బంద్‌తో రోడ్లు నిర్మానుష్యమయ్యాయి. పహల్గాంలో హిందువులపై ఉగ్రవాదులు చేసిన హత్యాకాండను మండల ప్రజలు ఖండిస్తూ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. పాకిస్తాన్ జాతీయ జెండాను పాతబస్టాండ్‌లో దహనం చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



నిమ్మపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై

కోనరావుపేట: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని నిమ్మపల్లిలో బుధవారం పోలీస్ మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. ప్రజలు బంధువుల ఇళ్లకు వెళితే విలువైన ఆభరణాలు, నగదు ఇంట్లో పెట్టవద్దన్నారు. బంధువుల ఇళ్లకు వెళితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు ఇంటర్వ్యూలు

కోనరావుపేట: రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు చేసుకున్న యువతీ యువకులకు మే 2న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శంకర్‌రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ ఇంటర్వ్యూలకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల్లోపు దరఖాస్తులు చేసుకున్నవారు ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.



ప్లాస్టిక్ బిందెలకు భలే గిరాకీ..!

గంభీరావుపేట: ఎండలు మండిపోతున్నాయి. తాగునీటికి ప్రజలు అల్లాడిపోతున్నారు. నీటిని పట్టుకోవడానికి, నిల్వ ఉంచుకోవడానికి ప్రజలు అధికంగా ప్లాస్టిక్ బిందెలను వినియోగిస్తారు. దీంతో మార్కెట్లో ప్లాస్టిక్ బిందెలకు భలే గిరాకీ ఏర్పడింది. గంభీరావుపేట రోజువారీ సంతలో ప్లాస్టిక్ బిందెల విక్రయాలు ఊపందుకున్నాయి.

కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర



ఇల్లంతకుంట: మండలంలోని వెల్జిపూర్, గూడెపుపల్లి, ఓగులాపురం, వల్లంపట్ల, ముసుకుపల్లి, గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ మండల నాయకులు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతని మండల ఇన్‌చార్జి సూరదేవరాజు అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కే భాస్కర్ రెడ్డి, నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, వెంకటేశం గౌడ్, కంకణాల రాంప్రసాద్, ఎలగందుల ప్రసాద్, తీగల పుష్పలత, పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వరస్వామి జయంతి



చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో బుధవారం మహాత్మా శ్రీ బసవేశ్వరస్వామి జయంతిని నిర్వహించారు. స్వామివారి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు సోంకుమార్, యమగొండ బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

3, 8, 9 తేదీల్లో సదరం శిబిరాలు

సిరిసిల్లకల్చరల్: వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం ఈనెల 3, 8, 9వ తేదీల్లో సదరం శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధానాస్పత్రి పర్యవేక్షకుడు డాక్టర్ లక్ష్మీనారాయణ ప్రకటనలో తెలిపారు. 3న కంటిచూపు, 8న మానసిక, కంటిచూపు, 9న ఎముకలు, వినికిడి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకొని మెడికల్ డాక్యుమెంట్లు, ఎక్స్‌రే, మొబైల్‌నంబర్ వెంట తీసుకొని హాజరుకావాలని సూచించారు.

ముగిసిన రాజీవ్ వికాసం ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు చేస్తున్న అధికారులు


ముస్తాబాద్: ముస్తాబాద్‌లో రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు బుధవారం ముగిశాయి. 3,500 మంది అభ్యర్థులకు మండల పరిషత్, మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించామని ఎంపీడీవో బీరయ్య తెలిపారు. ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, కేడీసీసీ బ్యాంక్ అధికారులు, మండల పరిషత్ సిబ్బంది ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు.

ఎల్‌వోసీ మంజూరు

వేములవాడ: వేములవాడ రూరల్ మండలం వట్టెంలకు చెందిన అమిరెడ్డి ముణెమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం నుంచి రూ. 6లక్షల ఎల్‌వోసీని మంజూరు చేయించారు.

క్లుప్తంగా

ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న శంకర జయంతి వేడుకల్లో భాగంగా మూడవ రోజు బుధవారం స్వామివారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకం, శంకర భాష్యం, బ్రహ్మసూత్ర భాష్యం, శంకర విజయ పురాణం, పారాయణాలు, ప్రవచనాలు, గీతాభాష్య పారాయణం, శంకరాచార్య సహస్ర నామా పా రాయణం, శివగీత– శివసహస్ర నామ పారాయణాలు, ప్రత్యేక పూజలుచేశారు. ఆలయ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

దంపతుల అరెస్ట్

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్‌కు చెందిన యువకుడు గడ్డి నరేందర్ ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుని మరణించగా.. ఈ సంఘటనకు బాధ్యులైన దంపతులను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాలు. ఎల్లారెడ్డిపేటకు చెందిన బీపేట రేష్మా-మనోజ్ దంపతులు నరేందర్ మృతికి కారకులుగా మృతుని తల్లి గడ్డి లక్ష్మి ఫిర్యాదుతో దంపతులిద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి మూడు రోజుల క్రితం విచారణ చేశారు. ఈ నేపథ్యంలో దంపతులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

గంజాయి విక్రేత రిమాండ్

సిరిసిల్లక్రైం: స్థానిక గీతానగర్‌లో బుధవారం గంజాయి విక్రయానికి వచ్చిన వ్యక్తిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. సీఐ కృష్ణ తెలిపిన వివరాలు. అంబేడ్కర్‌నగర్‌కు చెందిన నాయిని వివేక్‌రాజ్ మూడు రోజుల క్రితం 100 గ్రాముల గంజాయిని ఒకరి వద్ద కొని తాగుతున్నాడు. తనకు డబ్బులు అవసరమవగా బుధవారం తన వద్ద మిగిలిన గంజాయిని అమ్మేందుకు గీతానగర్‌లోని వినాయక నిమజ్జనం వద్దకు వచ్చి ఒక బండ కింద పెట్టాడు. విశ్వసనీయ సమాచారంతో పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు.

పశుగ్రాసం దగ్ధం



ముస్తాబాద్: మండలంలోని మద్దికుంటలో బుధవారం పశుగ్రాసం దగ్ధమైంది. వరికొయ్యలకు మంటలంటుకోగా అవి చుట్టుపక్కల వ్యాపించాయి. దీంతో రైతులు మురళి, కదిరె రాములు, బాబు, బాలకిషన్ సిరిసిల్ల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. చుట్టుపక్కల పొలాలకు, పశువుల పాకలకు మంటలు వ్యాపించకుండా ఫైరింజన్ ద్వారా మంటలను ఆర్పేశారు. రూ. 50వేల విలువైన పశుగ్రాసం కాలిపోయిందని రైతులు తెలిపారు.

ధాన్యం అపహరణ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని చర్లబొప్పాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రంలో నీరటి గోపాల్‌కు చెందిన ధాన్యాన్ని మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. బుధవారం ఐకేపీ అధికారులు ధాన్యం దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. బొప్పాపూర్‌కు చెందిన రైతు నీరటి గోపాల్ పదిరోజుల క్రితం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చాడు. మంగళవారం ధాన్యాన్ని కుప్పపోశాడు. బుధవారం వచ్చి చూసేసరికి నాలుగు క్వింటాళ్లు చోరీకి గురైనట్లు గుర్తించాడు. అధికారులు స్పందించి రైతులు కేంద్రాలకు తెచ్చిన ధాన్యంను ఎప్పటికప్పుడు తూకం వేయాలని కోరుతున్నారు.

వడదెబ్బతో మూడేళ్ల బాలుడు మృతి

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన మ్యాన ప్రవీణ్ కుమారుడు వడదెబ్బతో అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. ఈ సంఘటన స్థానికంగా విషాదం నింపింది. మండల కేంద్రానికి చెందిన ప్రవీణ్ కుటుంబ సభ్యులతో కలిసి వారం క్రితం తిరుపతి దైవ దర్శనానికి వెళ్లారు. అక్కడే బాలుడు (3) తీవ్ర అస్వస్థతకు గురికాగా ఒక్క రోజు వైద్యం అందించారు. అక్కడి నుంచి ఇంటికొచ్చిన వారు బాలుడిని సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.

రైతు ఆత్మహత్యాయత్నం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్‌కు చెందిన రైతు కొంగరి సత్యం(36) బుధవారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సత్యం తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగినట్లు గ్రామస్తులు తెలిపారు. సత్యం ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియలేదు. ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట: బండలింగంపల్లిలో సీఎం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. ముగ్గురికి రూ. 65వేల విలువైన చెక్కులను అందించారు. నాయకులు బాలుయాదవ్, హైమద్, ఇమామ్, ఎల్లాగౌడ్, సాయిగౌడ్, కారోబార్ క్రాంతి పాల్గొన్నారు.

కులం పేరుతో దూషిస్తే చర్యలు



ఇల్లంతకుంట : మాట్లాడుతున్న వోరుగంటి ఆనంద్

ఎల్లారెడ్డిపేట: గ్రామాల్లో ప్రజలు కుల వివక్షను వీడి ఐక్యంగా ఉండాలని జిల్లా విజిలెన్స్ ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యుడు అజ్మీరా తిరుపతినాయక్ అన్నారు. మండలంలోని కిష్టునాయక్‌తండాలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. కులంపేరుతో దూషిస్తే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో తహసీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ సంతోష్, హెడ్ కానిస్టేబుల్ బాస, కార్యదర్శి మౌనిక, నాయకులు తిరుపతి, పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి పంచాయతీ కార్యాలయ ఆవరణలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ వోరుగంటి ఆనంద్ మాట్లాడుతూ... కులమతాలకతీతంగా ప్రజలు కలిసుండాలన్నారు. మండల తహసీల్దార్ ఎంఏ ఫారుక్, ఎంపీడీవో శశికళ, ఆర్ఐ శ్రీధర్, ఏఎస్ఐ ఫసియుద్దీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కురమ సంఘం భవనానికి భూమిపూజ

బోయినపల్లి: మండలంలోని మల్లాపూర్ హామ్లెట్ రేగులపల్లిలో కురుమ, యాదవ సామాజిక సంఘ భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య, నాయకులు సంబ లక్ష్మిరాజం, పోచమల్లు, మహిళలు తదితరులు ఉన్నారు.